TGTEL/25/A3750


... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 28 ప్రింటర్ : గుండూర్ శ్యామ్. ఆదివారం 14 డిసెంబర్ 2025 వెల 4:00

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.



## మెస్సీ మ్యాచ్‌లో "గోలు కొట్టిన రేవంత్"





**"గోలు కొట్టిన రేవంత్" అంటే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల లియోనెల్ మెస్సీతో కలిసి ఆడిన స్నేహపూర్వక ఫుట్‌బాల్ మ్యాచ్‌లో గోల్ చేయడం, అది పెద్ద సంచలనం సృష్టించింది. ఈ సంఘటనతో ఆయన రాజకీయంగా కూడా "గోల్ కొట్టారనే" వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి, ముఖ్యంగా మెస్సీ హైదరాబాద్ రాకతో హైప్ పెంచారని టాక్**

**హైదరాబాద్, డిసెంబర్ 13 (నిజాయితి) :** అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' లో భాగంగా హైదరాబాద్?లో సందడి చేసిన విషయం తెలిసిందే. నగరంలోని ఉప్పల్ మైదానంలో ఫ్రెండ్లీ ఫుట్ బాల్ మ్యాచ్ లో పాల్గొని యువ ఆటగాళ్లలో స్ఫూర్తిని నింపారు మెస్సీ. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి జట్టుతో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడింది మెస్సీ జట్టు. దాంతో భారత్ లో మెస్సీతో ఫుట్ బాల్ ఆడిన తొలి సీఎంగా రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారు. ఈ గేమ్ లో సింగరేణి ఆర్ఆర్ జట్టు తరపున బరిలోకి దిగారు సీఎం రేవంత్ రెడ్డి. మెస్సి జట్టుపై 3-0 గోల్స్ తో సింగరేణి ఆర్ ఆర్ జట్టు విజయం సాధించడం విశేషం.

హైదరాబాద్ లో ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఫ్రెండ్లీ ఫుట్ బాల్ మ్యాచ్ లో సీఎం రేవంత్ రెడ్డి తన అసాధారణ ప్రతిభను కనబర్చారు. ఈ మ్యాచ్ లో 18వ నిమిషంలో గ్రౌండ్ లోకి దిగిన సీఎం రేవంత్ రెడ్డి.. వచ్చీ రాగానే గోల్ కొట్టి అందరినీ ఆశ్చర్య పరిచారు. సీఎం గోల్ కొట్టడంతో స్టేడియం అంతా చప్పట్లతో దద్దరిల్లింది. అనంతరం మెస్సీ గ్రౌండ్ లోకి దిగారు. కాసేపు సీఎం రేవంత్ రెడ్డితో ఆట ఆడారు. మెస్సీ అభిమానుల కోసం స్టాండ్స్ లోకి బాల్స్ ను కిక్ చేశాడు. దాంతో ఫ్యాన్స్ మెస్సీ మెస్సీ అంటూ కేరింతలు, విజిల్స్ కొట్టారు. వారి ఆనందానికి హద్దులు లేకుండా పోయింది.

ఇక మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి మెస్సీ, సీఎం రేవంత్ ఫొటోలు దిగారు. మ్యాచ్ అనంతరం విన్నర్, రన్నరప్ జట్లకు మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి, ట్రోఫీలు అందించారు. ఈ కార్యక్రమంలో మెస్సీ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ వచ్చి తెలుగు ప్రజలను కలవడం సంతోషంగా ఉందన్నారు.

### సంఘటన వివరాలు:

లియోనెల్ మెస్సీతో మ్యాచ్: డిసెంబర్ 13, 2025న, లియోనెల్ మెస్సీ మరియు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని జట్ల మధ్య ఒక స్నేహపూర్వక ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది.

గోల్ చేయడం: ఈ మ్యాచ్‌లో రేవంత్ రెడ్డి గోల్ కొట్టారు, ఇది స్టేడియంలోని 30,000 మంది అభిమానులను ఉత్సాహపరిచింది.

రాజకీయ కోణం: ఈ మ్యాచ్‌ను 'మెస్సీ'తో పాటు రేవంత్ రెడ్డి కూడా రాజకీయంగా ఒక 'పెద్ద గోల్' కొట్టారని, మెస్సీ రాకతో హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయిలో హైలైట్ చేశారని వార్తలు వచ్చాయి.

సారాంశం:

## పోలింగ్ బందోబస్త్ ఏర్పాట్ల సమీక్ష

### జిల్లావ్యాప్తంగా 900 మంది పోలీసులతో భారీ బందోబస్త్ - అదనపు ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 13 (నిజాయితి) :** రెండవ విడత సర్పంచ్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లు సమీక్షించి, సిబ్బందికి బ్రీఫింగ్ ఇచ్చిన అదనపు ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు. జిల్లావ్యాప్తంగా 900 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు.

నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం జరగనున్న రెండవ విడత పోలింగ్ నేపథ్యంలో చేపట్టిన పోలీస్ బందోబస్తును అదనపు ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు పూర్తి స్థాయిలో సమీక్షించారు. సిబ్బందికి అవసరమైన బ్రీఫింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో రేపు జరగనున్న రెండోవిడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు ముందు జిల్లావ్యాప్తంగా విస్తృతమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, రెండోవిడత పోలింగ్ కొల్లాపూర్, కోడేరు, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, నాగర్‌కర్నూల్, బిజినపల్లి, తిమ్మాజిపేట మండలాల పరిధిలో గల 151 గ్రామాలలో పోలింగ్ జరగనుందన్నారు. 42 సమస్యాత్మక గ్రామ పంచాయతీలుగా గుర్తించామని, ఆయా కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేకమైన భద్రతను ఏర్పాటు చేశామని తెలిపారు.

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా జిల్లా పోలీసులు అంకితభావంతో పనిచేస్తున్నారని అదనపు ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.



## కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

అనారోగ్యంతో కన్నుమూసిన కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ (90) మహారాష్ట్ర లాతూర్‌లోని నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. శివరాజ్ పాటిల్ లాతూర్ నుంచి ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు.

## స్వంత డబ్బులతో కుమ్మరి సారి అందజేసిన హైదరాబాద్ జిల్లా యూత్ అధ్యక్షులు

**కొల్లాపూర్, డిసెంబర్ 13 (నిజాయితి) :** .మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా అధునాతన పనిముట్ల అవసరాన్ని గమనించిన శాలివాహన సంఘం యువజన విభాగం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కొల్లూరి అర్జున్ తన స్వంత డబ్బులతో వీలైనప్పుడల్లా విద్యుత్ సారిలను అందజేస్తూ కుమ్మరి వృత్తిధారులకు సహకరిస్తున్నారు. అందులో భాగంగానే శనివారం కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన సూగూరి అరవింద్‌కు ఒక ఎలక్ట్రికల్ సారిని అందజేశారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా సంఘం ముఖ్య సలహాదారులు గుండూర్ శ్యామ్ మాట్లాడుతూ.. కులవృత్తిదారుల పరిస్థితులను గమనించి ఈ విధంగా సహకారం అందజేస్తున్న కొల్లూరి అర్జున్‌కు అభినందనలు తెలియజేశారు. ఇకముందు కూడా ఇలాంటి సహకారాలు అందజేయడానికి సిద్ధంగా ఉన్న దాతకు వృత్తిదారులు కృతజ్ఞతాభావంతో ఉండాలని గుండూర్ శ్యామ్ సూచించారు. వితరణ సమయంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుమ్మరి లక్ష్మీ నారాయణ, ఉద్యోగుల విభాగం అధ్యక్షులు శ్యామ్ కుమార్,ఆర్‌కే పాట్ మేకర్ రమేష్, మాధుగుల అరుణ్, శాలివాహన రమేష్, రూపేష్ కుమార్, ప్రమోద్ నాగుల తదితరులు ఉన్నారు.



## మంతటిలో డీలర్ శ్రీనివాసులుకు పెరుగుతున్న ఆదరణ

### ఒక్క అవకాశం ఇవ్వండి ... గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం.



**నాగర్‌ర్నూల్, డిసెంబర్ 13 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ మండలం మంతటి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో నూతన సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న డీలర్ కుమ్మరి శ్రీనివాసులుకు గ్రామంలో ఓటర్ల నుండి విశేష ఆదరణ లభిస్తోంది. పార్టీలు ఏవైనా డీలర్ గా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తూ అందరి మదిలో నిలిచేలా పనిచేయడంతో విశేషంగా ఆదరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అధికార పార్టీ నేతలు సరైన వ్యక్తిని నియమించకపోవడంతో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న డీలర్ శ్రీనివాసులు సరైన వ్యక్తిగా గుర్తిస్తున్నట్లు యువత పేర్కొన్నారు. ప్రస్తుతం ఓటును అభ్యర్థించేందుకు గ్రామాల్లోకి ప్రజలను కలుస్తున్న సందర్భంగా విశేష ఆదరణ లభిస్తున్న పరిస్థితి. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్పంచ్ గా గెలిచిన వెంటనే మొదటి దశలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ప్రజలు వారి మాటను విశ్వసిస్తూ ఆదరిస్తున్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రజల ముందుకు వచ్చానని, తనకు ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని ఓటర్లను కోరారు. సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

స్థానిక ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే, గ్రామ అభివృద్ధిని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకొని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని డీలర్ శ్రీనివాసులు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి డిఎన్ఆర్ ఆర్థిక చేయూత

**ఊర్కొండ, డిసెంబర్ 13 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలోని గుడిగాని పల్లి గ్రామానికి చెందిన పిల్లెళ్ల రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి (డిఎన్ఆర్), మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5000/- అందజేశారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కూతురు మనెమ్మ, కుమారుడు పిల్లెళ్ల బాలు, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అన్నెపురెడ్డి రుక్మా రెడ్డి, మాజీ సర్పంచ్ రజిత కృష్ణయ్య, నాయకులు టైగర్ జంగయ్య, ఆంజనేయులు, మహేష్, యాదయ్య, బంగారు, చిన్న జంగయ్య, బాల్ చంద్రి, శ్రీపతి తదితరులు ఉన్నారు.



TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

## సామూహిక మహా పడి పూజలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్



**మమబూబ్ నగర్, డిసెంబర్ 12 (నిజాయితి)**
శనివారం ఎదిర గ్రామంలో నిర్వహించిన సామూహిక మహా పడి పూజ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులందరికీ అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివశంకర్, నాని, నర్సింహులు, చింటు, పెద్దగొల్ల నర్సింహ్మా, శాంతయ్య, అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### మొదటి విడత కంటే రెండో విడత ఎన్నికల్లో
## మెరుగైన ఫలితాలు సాధించాలి
### నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా.మల్లు రవి



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 12 (నిజాయితి) :**
మొదటి విడత కంటే రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి పిలుపునిచ్చారు.
నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు మరియు వార్డు సభ్యులందరినీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు కూడా వారి గెలుపుకై నిరంతరం పనిచేసి వారి మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా

### పులుసు మామిడి గ్రామానికి
## అండగా ఉంటాం
### షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

**షాద్‌నగర్, డిసెంబర్ 12 (నిజాయితి) : :**
షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పులుసు మామిడి గ్రామ అభివృద్ధికి అన్ని విధాల అండగా నిలుస్తామని ప్రభుత్వ సహకారం అందేలా చూస్తామని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిను పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా పులుసు మామిడి గ్రామ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ జాంగిర్ బాబా, రమేష్ గౌడ్ తదితరులు కలుసుకున్నారు. పులుసుమామిడి సర్పంచ్ అమర్నాథ్ రెడ్డిను మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి తదితరులు శాలువాతో సత్కరించారు అనంతరం మాజీ ఎమ్మెల్యేకు అమర్నాథ్ రెడ్డి పూలబొకే అందజేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్‌గా సంచలన విజయం సాధించినందుకు అమర్నాథ్ రెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు.



# కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులకు మద్దతుగా వంశీకృష్ణ ప్రచారం

**అచ్చంపేట, డిసెంబర్ 13 (నిజాయితి) :**
ఉప్పునుంతల మండలం రాయిచెడు గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తోళ లలిత ఆనందు కు మద్దతుగా గ్రామ సర్పంచ్ అభ్యర్థి మరియు వార్డ్ సభ్యులకు గెలుపుకై రాయిచెడు గ్రామ ప్రచారంలో టిపిసిసి,ఉపాధ్యక్షులు,డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజల అమూల్యమైన ఓటు తోళ్ల లలిత ఆనందు యొక్క కత్తెర గుర్తు పై వేసి గ్రామ అభివృద్ధి సహకరించాలని ఆయన కోరారు.
అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది, స్థానికంగా కూడా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఉంటే గ్రామాలు అభివృద్ధి చెందుతుందని, కాబట్టి అభివృద్ధికి పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు
ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



**అచ్చంపేట, డిసెంబర్ 13 (నిజాయితి) :**
ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ
ఉప్పునుంతల మండలం కొరటికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అర్కపల్లి జగతమ్మ దాసుకు మద్దతుగా గ్రామ సర్పంచ్ అభ్యర్థి గారి గెలుపుకై కొరటికల్ గ్రామ ప్రచారంలో టిపిసిసి,ఉపాధ్యక్షులు,డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆర్కపల్లి జగతమ్మ దాసు ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అదేవిధంగా వార్డ్ మెంబర్లను కూడా గెల్పించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది కాబట్టి గ్రామ అభివృద్ధి చెందాలంటే ఇటు గ్రామంలో కూడా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌గా ఉండాలని, అదే విధంగా ఊర్లో సిసి రోడ్లు, ప్రధాన అంశం, ఈ విషయం ఇప్పటి వరకే గ్రామ నాయకులు తన దృష్టికి తీసుకురావడం జరిగిందని, వాటర్ సమస్య, ఇంకా మరికొన్ని ఇందిరమ్మ ఇండ్లు గాని, రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఋణ మాఫీ, సన్న బియ్యం పథకం గానీ అమలు పరచడం జరుగుతుందని తెలియజేశారు. సర్పంచ్ గెలిచిన తర్వాత 22 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని, ఇపట్టికే గ్రామానికి 22 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఇంకా గ్రామానికి ఏమేమి కావాలో ఒక్క నివేదిక సిద్ధం చెయ్యండని, అన్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానన్నాడు. కాబట్టి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కి మీ అమూల్యమైన ఓటు వేసి అభివృద్ధి చేసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మామిళ్ళపల్లి దేవాలయ చైర్మన్ వేముల నరసింహారావు, మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, మాజి జెడ్పిటిసి ప్రతాప్ రెడ్డి,రమేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బాలకృష్ణ, కృష్ణ, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### ప్రజలే మా బలం-ప్రజలే మా బలగం
### కంసానిపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి చేస్తా-ఆపదలో ఉన్న ప్రజలకు ఎల్లవేళల ఆదుకుంటా

**ఉప్పునుంతల, డిసెంబర్ 13 (నిజాయితి) :**
ఉప్పునుంతల మండల కేంద్రంలోని కంసానిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చీమర్ల లలితమ్మ మాట్లాడుతూ.. కంసానిపల్లి గ్రామ అభివృద్ధిలో భాగంగా సబ్‌స్టేషన్ కొరకు 24 గుంటల తన స్వంత భూమిని ఇస్తానని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ ఏర్పాటు చేస్తానని , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మరియు ప్రతి వీధికి కొత్త సిసి రోడ్లు ఏర్పాటుతో పాటు రోడ్డు శుభ్రత, వీధిలైట్లు ఏర్పాటు చేస్తానని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని, తన స్వంత డబ్బులతో గ్రంథాలయం ఏర్పాటు చేస్తానని, ప్రతినెల సర్పంచ్‌గా వచ్చే తన వేతనాన్ని గ్రామంలోని మూడు నిరుపేద కుటుంబాలకు అందిస్తానని, గ్రామంలో బస్టాండుని ఏర్పాటు చేసి, సమయానికి బస్సులు నడిచే విధంగా ఏర్పాటు చేస్తానని, ప్రతి వార్డుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని గ్రామంలో చనిపోయిన వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేస్తానని, పై చదువులకు వెళ్లిన వారికి పదివేల ఆర్థిక సాయం చేస్తానని, పాఠశాల అభివృద్ధికి క్లాస్ ఫస్ట్ సెకండ్ కు నగదు పురిష్కారం, ఆగస్టు 15 కు ఆటల పోటీలు మరియు ప్రైజులు అందిస్తామని, దయచేసి గ్రామ ప్రజలు గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి అవకాశం కొరకు ఆశీర్వదించి గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి గెలిపించగలరని గ్రామ ప్రజలను కోరుకుంన్నారు.



**ఉప్పునుంతల, డిసెంబర్ 13 (నిజాయితి) :**
ఉప్పునుంతల మండలం తిర్మలాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బరిగేల శ్రీకాంత్‌కి మద్దతుగా తిర్మలాపూర్ గ్రామ ప్రచారంలో టిపిసిసి,ఉపాధ్యక్షులు,డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బరిగేల శ్రీకాంత్ యొక్క కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అదేవిధంగా వార్డ్ మెంబర్లను కూడా గేల్పించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. కాబట్టి గ్రామం అభివృద్ధి చెందాలంటే ఇటు గ్రామంలో కూడా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌గా ఉండాలని, అదే విధంగా ఊర్లో సిసి రోడ్లు,ఇంకా మరికొన్ని ఇందిరమ్మ ఇండ్లు గాని, రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఋణ మాఫీ,సన్న బియ్యం పథకం గానీ అమలు పరచడం జరుగుతుంది. గ్రామానికి బిటి రోడ్లు త్వరలో మంజూరు చేయడం జరుగుతుంది. సర్పంచ్ గెలిచిన తర్వాత 30 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుంది. ఇపట్టికే గ్రామానికి 22 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరిగింది." అని గుర్తు చేశారు. నూతన గ్రామపంచాయతి, అంగన్వాడీ భవనం, స్కూల్ భవనం ఏమేమి కావాలో ఒక నివేదిక సిద్ధం చెయ్యండని, అన్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని, కాబట్టి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థికి అమూల్యమైన ఓటు వేసి అభివృద్ధి చేసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మామిళ్ళపల్లి దేవాలయ చైర్మన్ వేముల నరసింహారావు, మండల అధ్యక్షులు కట్ట



## కొండనాగులలో కాంగ్రెస్ ప్రచారం

**బల్మూర్, డిసెంబర్ 13 (నిజాయితి) :**
కొండనాగుల గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పద్మ కత్తెర గుర్తు విజయం కొరకు గడపగడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది, కనుక సంక్షేమ పథకాలు చూసి అభివృద్ధిని అర్థం చేసుకుని గ్రామ అభివృద్ధి కొరకై ఓటు వేయాలని, ఇంకా అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, ప్రతి పేదవాడికి ఇంటింటికి చేరే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుంది కాబట్టి అభివృద్ధిని చూసి ఓటు వేయండి అని చెప్పడానికి గడపగడప కొండనాగుల గ్రామంలో తిరిగి ప్రచారం చేయడం జరిగినది. ఐఎన్టీయూ సీ ఉపాధ్యక్షులు మౌలానా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేఖర్, జిల్లా కార్యదర్శి భరత్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు తిరుపతయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుచ్చయ్య, దయానంద రెడ్డి, మైనారిటీ నాయకురాలు ఖాజా బేగం, విష్ణు, అమీర్ తదితరులు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కత్తెర గుర్తుకు పద్మకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం

**ఉప్పునుంతల, డిసెంబర్ 13 (నిజాయితి):**
ఉప్పునుంతల మండలం మామిళ్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మొకురాల మోహన్ గౌడ్‌కు మద్దతుగా మామిళ్లపల్లి గ్రామంలో శనివారం టిపిసిసి ఉపాధ్యక్షులు,డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రచారం చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మొకురాల మోహన్ గౌడ్ యొక్క బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, అదేవిధంగా వార్డ్ మెంబర్లను కూడా గెల్పించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.
"రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. కాబట్టి గ్రామం అభివృద్ధి చెందాలంటే ఇటు గ్రామంలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్పంచ్‌గా ఉండాలని, అదే విధంగా మీ ఊర్లో సిసి రోడ్లు గాని, ఇందిరమ్మ ఇండ్లు గాని, సన్న బియ్యం గాని, అవసరమైతే కొన్ని చోట్ల స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తాం, కొన్ని



బిటి రోడ్లు నిర్మాణంలో ఉన్నాయి , మామిళ్ళపల్లి దేవస్థానం డెవలప్ చేస్తా మళ్లీ జాతర వరకు రథం నిర్మాణం చేయాలని ప్రణాళిక ఉంది. కాబట్టి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థికి మీ అమూల్యమైన ఓటు వేసి అభివృద్ధి చేసుకోవాలి" అని గ్రామ ప్రజలను కోరారు
ఈ కార్యక్రమంలో మామిళ్ళపల్లి దేవాలయ చైర్మన్ వేముల నరసింహారావు, మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, మాది జెడ్పిటిసి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ అభ్యర్థి మోహన్ గౌడ్, కార్యకర్తలు, అభిమానులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

